విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 06 జూన్ 2025   8 పేజీలు

చిట్టూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

అఖిలపక్షానికి సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వినతి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : బడుగు, బలహీన వర్గాలు, కార్మికుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ఉద్యమించిన మాజీ ఎంఎల్ఏ, కార్మిక నాయకుడు చిట్టూరి ప్రభాకర్ చౌదరి విగ్రహాన్ని రాజమండ్రి నగరంలో ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అఖిల పక్షనేతలకు విన్నవించారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న ▶మిగతా 2లో..

వలంటీర్ల కథ కంచికేనా?

- ఏడాది పూర్తయినా కానరాని నియామకాలు
- ఎటూ తేల్చని కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: వలంటీర్ల వ్యవస్థ ప్రశ్నార్ధకంగా కనిపిస్తోంది. ఈ వ్యవస్థ లేకున్నా అన్ని పనులు సవ్యంగా జరిగిపోతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టి ఖజానాపై వలంటీర్ల అదనపు భారం వేసుకుంటుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వైసీపీ హయాంలో ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీరు చొప్పున నియమించింది. ఆ కుటుంబాలకు అవసరమైన సంక్షేమ పథకాలను వలంటీర్ల ద్వారా అందించే ప్రయత్నం చేసింది. ఈ వ్యవస్థ పూర్తిగా రాజకీయ రంగు పులుముకోవడంతో ఎన్నికల కమిషన్ వలంటీర్లను విధుల నుంచి పక్కన పెట్టాలని ఆదేశించింది. ఆ క్రమంలోనే అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని,

ఇంకా మెరుగైన జీతం ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది.

ఏడాది పూర్తయినా...!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అవుతోంది. ఇప్పటివరకు వలంటీర్ల నియామకం విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. జిల్లాలోని ఏజెన్సీ మండలాలలో 380 మంది వలంటీర్లుగా పనిచేసేవారు. పునర్నియామకాలు జరిగితే వీరందరినీ విధులలోకి తీసుకోవాలి. వీరిలో వైసీపీ నేతల ప్రలోభాలకు లొంగి అప్పట్లో 235 మంది వలంటీర్లు రాజీనామాలు చేసి ఆ పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. మిగిలిన వారు 145 మంది మాత్రమే ఉన్నారు. వీరి స్థానంలో కొత్తవారిని నియమించినా గత ప్రభుత్వంలో చివరి వరకు విధులలో కొనసాగిన వారికి తిరిగి అవకాశాలు కల్పించాల్సి ఉంది.

ఎటూ తేల్చని కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం వలంటీర్ల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఈ ఏడాది కాలం సంక్షేమ పథకాల పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. ప్రతి నెల 1,2 తేదీలలో లబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.ఇక రేషన్ పంపిణీ విషయంలోనూ కూటమి ప్రభుత్వం మళ్లీ పాత విధానాన్ని పునరుద్ధరించింది. చౌక దుకాణాలలోనే సరుకుల పంపిణీ ▶మిగతా 2లో..

పని గంటల పెంపు తక్షణమే ఉపసంహరించుకోవాలి

జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 12 గంటల పని సమయం పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఖండిస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మొదలెట్టిందన్నారు. అధికారంలోకి రాగానే కార్మికుల పని గంటల పై మొండి వైఖరి ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశ్రామికవేత్తలకు, బడా కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉండేందుకే నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు ముందుకు వెళ్తుందన్నారు. 8 గంటల పని దినాలు అమలు పోరాడి సాధించుకున్నామని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక, కూలి పనులు చేసుకునే వారికి సొంత రాష్ట్రంలో పనులు లేక వలసలకు వెళ్లిపోతున్నారని ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అన్నారు. ప్రజా ప్రతినిధులు పని గంటల పెంపుపై పునరాలోచన చేసి క్యాబినెట్లో లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకించి రద్దు చేయాలని తోకల ప్రసాద్ అన్నారు.

నేటి నుంచి మెగా డీఎస్సీ పరీక్షలు

ఏర్పాట్లు పూర్తి : డీఈవో వెంకట లక్ష్మమ్మ

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువుల భర్తీకి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఈనెల 6 నుంచి 30 వరకు మెగా డీఎస్సీ -2025 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 8 కేంద్రాల్లో ఈ ఉద్యోగ నియామక పరీక్షలు జరగనున్నాయి. వివిధ కేడర్లకు సంబంధించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 1035 టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు 34,218 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఏలూరు జిల్లాలో మూడు, పశ్చిమగోదావరి జిల్లాలో ఐదు కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. ఏలూరు జిల్లాలో ▶మిగతా 2లో..

ప్రకృతి సమతుల్యతను కాపాడాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: మొక్కలు నాటడంతోపాటు, ప్రకృతి సమతుల్యతను కాపాడటానికి కాలుష్య కారకంగా ఉన్న ప్లాస్టిక్ నియంత్రణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అంతట "వనం - మనం" పేరిట మొక్కలు నాటడం,

కాలవలు, డ్రైన్లలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. దీనిలో భాగంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్లో మొక్కలు నాటారు. అనంతరం విస్సాకోడేరు కాలువ వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలను, జెపి రోడ్డులోని అడ్డ వంతెన వద్ద కాలువ గట్లపై ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమంలో ▶మిగతా 2లో..

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసశెట్టి సుభాష్

విశాలాంధ్ర - కాకినాడ : పర్యావరణాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసశెట్టి సుభాష్ అన్నారు. గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ ప్రతిజ్ఞ చేయించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ▶మిగతా 2లో..

మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

కలెక్టరు కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-పోలవరం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. గురువారం పోలవరం మండలం పట్టిసీమ గోదావరి ఒడ్డున 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' సందర్భంగా వనం-మనం కార్యక్రమంలో భాగంగా కలెక్టరు కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు పి. ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని కాపాడుదాం. అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే అదే మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశమైన ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు కట్టుబడి ఉందామని, ప్లాస్టిక్ వాడకాన్ని ▶మిగతా 2లో..

నాణ్యమైన విద్యను అందించేందుకు కాలేజీల నిర్వహణ

శ్రీవిద్య, శ్రీసాయి కాలేజీల డైరెక్టర్ వెల్లడి

విశాలాంధ్ర-లింగపాలెం: నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ధర్మాజీగూడెంలోని శ్రీ ప్రతిభ, శ్రీ సాయి జూనియర్ కళాశాలలను నిర్వహిస్తున్నా మని పాఠశాలల డైరెక్టర్ సుజాత కుమారి పేర్కొన్నారు. కాలేజీల నిర్వ హణపై నిర్వహించిన సమీక్షలో ఆమె తమ అభిప్రా యాలు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలోని ఇంటర్ చదివే విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ కళాశాలలో అన్ని సదుపాయాలు కల్పించినట్లు వివరించారు.ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్ట్స్ లను బోధించేందుకు నిష్ణాతులైన అధ్యాపకులను నియమించామని తెలిపారు. బాలికల కోసం ప్రత్యేకంగా శ్రీ ప్రతిభ కాలేజీని ఏర్పాటు చేశామని అన్నారు. కాలేజీల నిర్వ హణకు గ్రామ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ధర్మాజీగూడెం గ్రామ పెద్దల సహకారం తీసుకుంటున్నా మని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థులు క్రమశిక్షణగా ఉండేందుకు ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలోనూ, క్రమశిక్షణలోనూ జిల్లాలోనే తమ కాలేజీలు ముందుండాలనేది తమ లక్ష్యమని తెలిపారు. దూర ప్రాంతాలకు వ్యయ ప్రయాస లతో వెళ్లకుండా తమ కళాశాలలోనే ఎంసెట్, నీట్, ఐఐటి శిక్షణ ఇస్తున్నామని డైరెక్టర్ తెలిపారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - నరసాపురం: పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో భాగంగా మనమందరం విధిగా మొక్కలు నాటాలని జూనియర్ డివిజన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మీ అన్నారు.స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి., నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ, సామాజిక సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. ప్రజలలో కూడా అవగాహన కల్పించి వారిచేత కూడా మొక్కలను నటించే ప్రక్రియలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, గవర్నింగ్ బాడీ సభ్యులు, అకడమిక్ అడ్వైజర్ రంగినీడి సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, డాక్టర్ కెఎస్‌వి రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి బాధ్యత (1వ పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం పురపాలక సంఘాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు. ఆర్డీవో దేవరకొండ అఖిల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని, విద్యార్థులు హరిత దూతలుగా మారాలని పిలుపు నిచ్చారు. ఇంధనాన్ని, నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ, గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాదరావు, ఎండీపీవో పద్మజ్యోతి, ఈశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

పరిరక్షిద్దాం (1వ పేజీ తరువాయి)

పూర్తిగా నివారించే ప్రతిజ్ఞ తీసుకుందామని చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగుల వాడకానికి ప్రతి ఒక్కరూ స్వస్తి చెప్పాలని అన్నారు. మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో వాటి సంరక్షణ కూడా అంతే ముఖ్యం అన్నారు. స్వచ్ఛ హరితాంధ్రగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా అడుగులు వేద్దామన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ సహజ వనరుల సంపదను రాబోయే తరాలకు అందించాలన్నదే ప్రభుత్వ దృక్పథమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఎ పివో కె.రాములు నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శుభం, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

కాపాడాలి (1వ పేజీ తరువాయి)

కలెక్టర్ పాల్గొన్నారు. ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కాలువల్లోని వ్యర్థాల తొలగింపు పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యర్థాల తొలగింపులో భాగంగా గట్ల పైన వేసిన మట్టిని ఒకటి, రెండు రోజుల్లో వేరే ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. భీమవరం పట్టణంలో ప్రధానంగా ఉన్న నాలుగు కాలువల్లో ఇదేవిధంగా వ్యర్థాల తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువ గట్ల వెంబడి కొబ్బరిబొండాల బళ్లు ఎట్టి పరిస్థితుల్లో పెట్టడానికి వీల్లేదని, దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్, పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా అటవీశాఖ అధికారి డి.ఆశా కిరణ్, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివన్నారాయణ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, ఆర్డీవోలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, కతీబ్ కౌసర్ భానో, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మెప్మా, వైద్య శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు (1వ పేజీ తరువాయి)

స్థానిక సర్ సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థ వెస్ట్ సిబిఎస్ఈ పాఠశాల, ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 17,584 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో 2, తాడేపల్లిగూడెం శశి, వాసవి ఇంజనీరింగ్ కళాశాల, నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజ నీరింగ్ కళాశాలలో ఒక్కొక్కటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 16,634 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం వేళల్లో పరీక్షలు ఉంటాయి. ఉదయం 9:30 నుంచి 12:00 వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు కొనసాగు తాయి. అభ్యర్థులు కంప్యూటర్ పై పరీక్షలు రాయాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రానికి గంట ముందుగా చేరుకోవాలి. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత లోనికి అనుమతించరు. పరీక్షల నిర్వహణకు ఏలూరు జిల్లాలో 8 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో పదిమంది విభాగ అధికారులను నియమించారు. రెండేసి చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు.

అభ్యర్థులు నిబంధనలు పాటించాలి డీఈవో ఎం.వెంకట లక్ష్మమ్మ

డీఎస్సీ -2025పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌లో పేర్కొన్న విధంగా అన్ని నిబంధనలు, సూచనలు తప్పకుండా పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకట లక్ష్మమ్మ తెలిపారు. హాల్ టికెట్‌తో పాటు అసలైన గుర్తింపు పత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అభ్యర్థులు తీసుకురావాలని అన్నారు. మరింత సమాచారం కోసం ఏలూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 9030723444, లేదా 9505644555 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని డీఈవో తెలిపారు.

కంచికేనా? (1వ పేజీ తరువాయి)

సాగుతోంది. గతంలో వలంటీర్లు నిర్వర్తించే పనులలో ఈ రెండే ప్రధానమైనవి. మిగిలిన సంక్షేమ పథకాల కోసం ప్రజలే నేరుగా సచివాలయాలకు వెళ్లి సంక్షేమ కార్యదర్శిని కలిసేవారు.

ఇప్పుడు అదే జరుగుతోంది. మరోవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వలంటీర్ల నియామకం ఖజానాపై అదనపు భారం అవుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తు న్నారు. జిల్లా పరిధిలో వలంటీర్ల వేతన భారం రాష్ట్ర ఖజానాపై పడుతుంది. సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా లెక్కిస్తే సుమారుగా రూ.1500 కోట్లకు పైగా ఖజానాపై భారం పడుతుంది. వలంటీర్ల వ్యవస్థ లేకున్నా సంక్షేమ పథకాల అమలు సాఫీగా సాగుతున్నప్పుడు ఈ అదనపు భారం ఎందుకని ప్రభుత్వంలో ఉన్న ఆర్థిక నిపుణులు భావించే అవకాశం లేకపోలేదు. ఈ కారణంగానే అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా వలంటీర్ల వ్యవస్థ పునర్నియామకంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రచారం జరుగుతోంది. వలంటీర్లు కూడా తమ సమస్యలపై నిలదీసిన పరిస్థితులు జిల్లాలో కనబడటం లేదు.

ఏర్పాటు చేయాలి (1వ పేజీ తరువాయి)

కృష్ణసాయి కళ్యాణ మండపంలో ప్రముఖ న్యాయవాది మద్దూరి శివ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో మధు మాట్లాడారు. ప్రజాశ్రేయస్సే ప్రధాన ఎజెండాగా చిట్టూరి ప్రభాకర్ చౌదరి తుది శ్వాస వరకు ఉద్యమించారని గుర్తు చేశారు. కార్మికులకు ఎక్కడ సమస్య ఉంటే అక్కడ చిట్టూరి ప్రభాకర్ చౌదరి ఉండేవారని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఆయన అండగా నిలిచి, యాజమాన్యాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసారని గుర్తు చేసారు. అటువంటి నాయకుడి విగ్రహాన్ని చారిత్రక రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయాలని మధు కోరారు. మధు చేసిన వినతిని అఖిల పక్ష సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనిపై రాజమండ్రి సిటీ ఎంఎల్ఏ ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కార్మిక నాయకుడు చిట్టూరి ప్రభాకర్ చౌదరి విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి గట్టుపై ఉన్న విగ్రహాలను తొలగించరాదని సీపీఐ నాయకుడు మధు, అఖిల పక్ష నేతలు తమ అభిప్రాయాలను తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసారు. 2027లో పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో నగర పాలక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని మధు డిమాండ్ చేశారు. పుష్కరాల అభివృద్ధి పనులు, గోదావరి రేవుల అభివృద్ధి, గోదావరి గట్టు ఆధునీకరణ పేరుతో మహనీయుల విగ్రహాలు తొలగించడం సరైన విధానం కాదని, అటువంటి నిర్ణయాలను అధికార యంత్రాంగం వెంటనే విరమించుకోవా లని మధు హెచ్చరించారు. అఖిల పక్ష సమావేశంలో మాజీ ఎంపి మార్గాని భరత్, మాజీ ఎంఎల్‌ఏ రౌతు సూర్యప్రకాశరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.కె. విశ్వేశరరెడ్డి, పంతం కొండలరావు, సిపిఎం నాయకులు అరుణ్, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు షరీఫ్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి నాయకులు కెకె సంజీవరావు, రాజమహేంద్రి వారసత్వ సంపద పరిరక్షణ నాయకులు దేశిరెడ్డి బలరామనాయుడు, సీపీఐ నగర కార్యదర్శి కొండల రావు, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పి. లావణ్య, సీపీఐ నాయకులు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం నిరంతర ప్రక్రియగా చేయాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి: వనమహోత్సవాన్ని నిరంతర ప్రక్రియగా నిర్వహించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పలువురు నేతలు పేర్కొన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరమల్లు నరసింహా రావు, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, పెదపాలపర్రు టీడీపీ మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి ప్రతి గ్రామపంచాయతీల్లో మొక్కలను నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులతో ఉత్సాహంగా మొక్కలను నాటారు. భవిష్యత్తులో పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రభుత్వకార్యాలయాలు, లోగిల్లు, రహదారి ప్రక్కన మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

యోగాతో సత్ఫలితాలు

విశాలాంధ్ర-ముదినేపల్లి: యోగాతో సత్ఫలితాలు సాధించుకోవచ్చని ఎంపీడీవో వై. రామకృష్ణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో యోగ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో చాలామంది మానసిక ఒత్తిడికి గురవుతూ వివిధ అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అధిక ఒత్తిడులబారిన పడకుండా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు యోగ దోహదపడుతుందన్నారు. మహిళలు ఈ యోగాలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర -లింగపాలెం: పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా లింగపాలెం మండలంలోని ప్రతి పంచాయతీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొ న్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పలువురు పేర్కొన్నారు. మొదటి రోజు మండలంలో వేలాది మొక్కలను నాటారు. ఉపాధి సిబ్బంది, కూలీలు మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో వన మహోత్సవం

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం: ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చెట్లను నరకడమే తప్పు నాటడం చూడని రాష్ట్ర ప్రజలు ప్రభుత్వం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని, మొక్కలు నాటి ప్రకృతికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు చింతలపూడి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో గురువారం నిర్వహించిన వనమహోత్సవంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి నీళ్లు పోశారు. నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంతో పాటు మున్సిపాలిటీ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండిరెడ్డి కిషోర్, వార్డు కౌన్సిలర్స్ సంబూరి రామచంద్ర రాజు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గిరిజన యువత పరిశ్రమల స్థాపనకు ముందుకురావాలి

కలెక్టరు కె.వెట్రిసెల్వి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం మండలం బుట్టాయిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. తొలుత అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటనకు వచ్చినప్పుడు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదేశించా రన్నారు. ఆ మేరకు గురువారం 12 మంచి పేరున్న కంపెనీలను తీసుకువచ్చి వెయ్యి మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా మన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు. పోలవరం నియోజకవర్గానికి రహదార్లకు రూ. 57 కోట్లు మంజూరై పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చిన ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

హరిత ఆంధ్రప్రదేశ్ సాధిద్దాం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నియోజకవర్గంలోని ప్రజలు ప్రకృతిని రక్షించే బాధ్యతను తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిన నాడు హరిత ఆంధ్ర ప్రదేశ్ సాధ్యంఅవుతుందని రాష్ట్ర విప్, శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తాడేపల్లిగూడెం ఇండోర్ స్టేడియం దగ్గర హరిత ఆంధ్ర ప్రదేశ్ వనమహోత్స వంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భవిష్యత్తు తరాల వారికి స్వచ్ఛ వాయువును అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీలలో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని చేపట్టారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసు బాబు, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అధికా రులు, అడబాల నారాయణమూర్తి, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి పాల్గొన్నారు.

శ్యామలకు ప్రతిభ అవార్డు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సాయి రాకేష్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ 2025 పరీక్ష ఫలితాలలో 968 మార్కులు సాధించిన పి. శ్యామలకు ప్రతిభ అవార్డు వచ్చిందని విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్ఆర్ఆర్ నరసింహారాజు తెలిపారు. తమ కళాశాలలో విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో డివిజన్లో శ్యామల మొదటి స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు. శ్యామలను పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించినట్టు ప్రిన్సిపాల్ కేశవరావు పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-ఏలూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా 1వ డివిజన్ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే భవిష్యత్తు తరాలు జీవించటానికి ఈ భూమి సహకరిస్తుందని లేకుంటే ప్రకృతి విపత్తులు సంభవించి భవిష్యత్ తరాలు జీవించడానికి ఈ భూమి సహకరించదని తెలిపారు. భూమిపైన మనుషులతో పాటు అనేక జంతుజాలాలు జీవిస్తున్నాయని వాటిని మనతోపాటు జీవించడానికి అనుకూలమైన పరిస్థితులు ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అడ్డగర్ల లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గురించి పిల్లలలో ఆసక్తిని కలిగించడానికి, పర్యావరణం గురించి వారు తెలుసుకోవడానికి ఈ వ్యాసరచన పోటీలు ఉపయోగపడతాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సీపీఐ ఏలూరు సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటడం వలన పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి భూమిపై ఆక్సిజన్ శాతం పెంచడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి, 16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మీ, భవాని, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

యోగతో రుగ్మతలు దూరం

కలెక్టర్, ఎస్.పి., ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పోలవరం: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పట్టిసీమ యోగ స్ఫూర్తితో వికసించింది. పట్టిసీమ గోదావరి తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం, మధ్యలో గోదావరి ప్రశాంత వాతావరణంలో గురువారం ఉదయం గోదావరి సాక్షిగా, సూర్యోదయ ఉషస్సుల మధ్య శరీరం, మనస్సు, శ్వాసలు ఏకమైన పవిత్ర క్షణాలలో సుమారు వెయ్యి మంది పాల్గొని సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రకృతితో పరమాత్మను అనుసంధానించే యోగ సాధనతో గోదావరి తీరం నీలికాంతులతో నిండిపోయింది. పోలవరం మండలం పట్టిసీమ అవుట్ ఫ్లో స్లూయిజ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు పి. ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఆర్డీవో ఎమ్.వి. రమణ వివిధ శాఖల జిల్లా అధికారులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దైనందిత జీవితంలో యోగ ఒక భాగం కావాలని పేర్కొన్నారు. పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతి ఒక్కరూ యోగ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ కె.పి.యస్. కిషోర్ మాట్లాడుతూ రోజువారీ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఎంతో కొంత మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, దాని నుండి బయటపడడానికి యోగ సాధన మంచి మార్గమని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సచివాలయ, వార్డు ప్రజలు అందరికీ యోగపై శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యు.వి. రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీశుభం, డీఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా ఆయుష్ అధికారి కె.రాణి, జిల్లా పర్యటన శాఖ మేనేజరు యస్. పట్టాభి రామన్, తహశీల్దార్ సాయిరాజు, ఎపిడిఓ శ్రీనివాసబాబు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మొక్కలను పెంచడం వలన పర్యావరణాన్ని కాపాడవచ్చు అని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పరింపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులు, అధికారులు కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్యదర్శి సురేష్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, జనసేన పట్టణ అధ్యక్షుడు మాదెపల్లి శ్రీనివాస్, సోషల్ వర్కర్ ముప్పిడి చిన్నబాబు, ఉప సర్పంచ్ సంకు కొండలరావు, చోడి పిండి సుబ్రహ్మణ్యం, ఏపూరి సతీష్, పెద్దిరెడ్డి, చిటికెన తిలక్, సంకు మధు, బొమ్మ బాబు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పామాయిల్ రైతులకు కనీస మద్దతు ధర కల్పించండి

కేంద్రానికి ఎంపీ మహేష్ వినతి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు కనీస మద్దతు ధర కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్‌కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని వాణిజ్య భవన్ లో కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ ను కలిసి ఎంపీ మహేష్ వినతి పత్రం అందజేశారు. 2025 మే 31న విడుదలైన కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకుంటూ, క్రూడ్ ఎడిబుల్ ఆయిల్‌పై 50 శాతం కస్టమ్స్ డ్యూటీ విధించడం ద్వారా రైతులకు ప్రతి మెట్రిక్ టన్నుకు రూ.22,000 రైతులకు లభించే అవకాశం ఉందని సునీల్ బర్త్వాల్ దృష్టికి ఎంపీ మహేష్ తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు, ముఖ్యంగా ఏలూరు పార్లమెంటరీ నియోజక వర్గంకు సంబంధించిన వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ వివరించారు. దిగుమతులపై సుంకాన్ని 27.5 శాతం నుండి 16.5 శాతానికి తగ్గించడం వల్ల రెండు నెలల్లోనే కనీస మద్దతు ధర రూ.1,25,000 నుండి రూ.1,11,000కి తగ్గిందని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం 2.5 లక్షల ఎకరాలలో పామాయిల్ సాగు చేస్తున్నారని, 2.5 లక్షల మంది రైతులు నేరుగా, మరో 10 లక్షల మంది పరోక్షంగా జీవిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో పామాయిల్ రైతులను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

మొక్కలు నాటండి -పర్యావరణాన్ని పరిరక్షించండి

విశాలాంధ్ర-ముసునూరు: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తామని మండల అభివృద్ధి అధికారి బసవరాజు అచ్యుత సత్య నారాయణ రాజు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ముసునూరులోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ప్రాంగణంలో ఉపాధి హామీ,గ్రామ పంచాయతీ సహకారంతో అనేక రకాల మొక్కలు నాటించి వాటిని సంరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం, కాలుష్యాన్ని కట్టడి చేయడం ప్రభుత్వాలకు కత్తి మీద సాములా మారిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీవో రోజ్ లీలా మాట్లాడుతూ తమ సిబ్బంది,కూలీలు, సర్పంచుల సహకా రంతో మండలంలోని అనేక గ్రామాల్లో మొక్కలు నాటించి సంరక్షిం చేందుకు విధిగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి బాబి, వైస్ సర్పంచ్ తోట శ్రీనివాసరావు, తులిమిల్లి రంగారావు, పంచాయతీ సెక్రెటరీ ఆరేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తలను నియమించే దుకు జూన్ 4వ తేదీ నుండి పదవ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నామని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. ప్రియాంక గురువారం తెలిపారు. దరఖాస్తు దారులు పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. వయస్సు 25 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాలు మించకూడదని ఆ గ్రామంలో కోడలై ఉండాలని పదో తరగతి పాస్ అయి ఉండాలని ఆమె తెలిపారు. పిప్పర-1 పిపర-2 కోమర్రు-1 గ్రామాల్లో మొత్తం మూడు ఖాళీలు ఉన్నాయన్నారు.

జంగాల కాలనీ కార్యదర్శిగా వీరన్నపల్లి పెద్దలు ఎన్నిక

విశాలాంధ్ర -ఉండి : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటంలోనూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలోనూ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు విమర్శించారు.

మండల కేంద్రమైన ఉండి జంగాల కాలనీలో శాఖ సమావేశం జిల్లా సమితి సభ్యులు ససపల శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో వీరన్నపల్లి పెద్దలు శాఖ కార్యదర్శి గాను, సహాయ కార్యదర్శిగా కళ్యాణి సత్య నారాయణ, కమిటీ సభ్యులుగా ఒంటెద్దు వెంకన్న, కుమారి వెంకన్న, నేర్లగంటి చెంచు, నార్లగంటి దుర్గయ్య, శివరాత్రి వెంకన్న, వీరన్నపల్లి దుర్గయ్య ,వీరన్నపల్లి ఇజ్రాయేలు, ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెనకబడిన వర్గాల జంగాల కాలనీలో ఇళ్ల స్థలాలు లేక అనేక అవస్థలు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ జంగాల కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు లేవని విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం లేక నానా ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అధికారం చేపట్టక ముందు ఒక మాట చేపట్టిన తర్వాత మరొక మాట మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలతో పాటుగా అర్హులైన పేదలకు మూడు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తమరాని శ్రీనివాసు, సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లులకు పలువురు పరామర్శ

విశాలాంధ్ర -భీమవరం: అరసం జిల్లా సమితి సభ్యురాలు, న్యాయవాది మల్లుల అనురాధ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపాన్ని తెలియజేశారు. భార్యా వియోగంతో బాధపడుతున్న సీపీఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల

శ్రీనివాసరావును గురువారం రాయలంలోని వారి గృహంలో కలిసి పరామర్శిం చారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. చిన్న వయసులోనే అనురాధ మృతి చెందడం వారి కుటుంబానికే కాక అభ్యుదయ రచయితల సంఘానికి, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని వారు అన్నారు. ఎజిపి యు.వరప్రసాద్, న్యాయ వాదులు సంధి మాణిక్యాలరావు, హరిశ్చంద్ర, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నర్సాపురం డివిజన్ కార్యదర్శి దండు శ్రీనివాస రాజు తదితరులు మల్లులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర-టి.నరసాపురం: మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో పొందుపరచిన అంశాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫల మయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) టి.నరసాపురం మండల కార్యదర్శి తాడికడప జయరాజు విమర్శించారు. రాజు పోతే

పల్లి పంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను గురువారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఉపాధి కార్మికుడికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు రూ.700 కనీస కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్, 7వ అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మార్పు చెందుతున్నాయని, పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి పౌరుడు విధిగా కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు

మాట్లాడుతూ ప్రకృతిలోని సమతుల్య స్థితిని కాపాడాలన్నారు. ఘన, ద్రవ వ్యర్థాలను నిర్మూలించడంలో కర్మాగారాలు, వైద్యశాలలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ అదనపు జిల్లా జడ్జి ఐ. శ్రీనివాసమూర్తి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పివిఎస్.బి.కృష్ణ సాయితేజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబు తాలిబ్ షేక్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రఘునాథ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొనే సీతారాం, ప్రభుత్వ న్యాయవాది బీజే రెడ్డి, న్యాయవాదులు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి...పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం రూరల్ : జంగారెడ్డిగూడెం పట్టణ, మున్సిపల్ కార్యాలయంలో వనం-మనం కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పాల్గొని పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిద్దాం. కాలుష్యాన్ని అరికడదా మని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. అందరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విరివిగా మొక్కలు నాటాలని ప్రతిజ్ఞ చేశారు.

గురవాయిగూడెంలో : మండలంలోని గురవాయి గూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ పర్యావరణ సంరక్షణ సంస్థ స్పార్క్ స్వచ్చంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని దేవస్థాన కార్య నిర్వాహణాధికారిణి ఆర్.వి చందన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో

పలు రకాల మొక్కలు నాటారు.

తాడువాయిలో: మండలంలోని తాడువాయి గ్రామంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల కూటమి నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యరమల సత్యవతి, ఉపసర్పంచ్ కొడవటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పారిజాతగిరిలో :జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో మామిడి, ఉసిరి, పనస, కొబ్బరి పలు రకాల మొక్కలు నాటామని ఆలయ కార్య నిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటితే పర్యావరణ పరిరక్షణ సాధ్యం : జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - ఏలూరు : సమాజంలో మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ పరి రక్షణ సాధ్య పడుతుందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం పచ్చదనం

పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక్కో మొక్క నాటడం వలన పర్యావరణానికి ఉప యోగం కలుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

దేదీప్యకు ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర -నూజివీడు : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రతిభా పురస్కారాలలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాల వారీగా ప్రకటించే ప్రతిభ పురస్కారా లను ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రతిభా పురస్కారానికి ఏలూరు జిల్లా నుండి జనరల్ కేటగిరీలో నూజివీడు శ్రీ శారద జూనియర్ కళాశాలకు చెందిన కుప్పాల దేదీప్యసాయి ప్రథమ స్థానంలో నిలిచింది. 2025 ఇంటర్మీడియట్ ఫలితాలలో కుప్పాల దేదీప్య సాయి 1000

మార్కులకు గాను 991 మార్కులు సాధించి ఏలూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లా నుండి జనరల్ కేటగిరీలో కుప్పాల దేదీప్య సాయికి ప్రతిభా పురస్కారాన్ని ప్రకటించింది.

రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ప్రపంచ పర్యా వరణ దినోత్స వం సందర్భంగా ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశ మంది రంలో అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో 'వాతా వరణ మార్పులు - రైతుల

పురోగాభివృద్ధి' అంశంపై గురువారం జరిగిన సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఇప్పటి నుంచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఖచ్చితమైన వాతావరణ సూచనలు అందించడం, సీజన్ వారీగా పంట ఎంపికకు మార్గనిర్దేశం,పురుగు మందులను సిఫార్సు,పంట సమయాలను అంచనా వేయడానికి ఏఐ దోహదం చేస్తుందని ఎంపీ తెలిపారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతుల సమస్యల పట్ల అవగాహన ఉందని, ఈ సమస్యలకు సాంకేతిక వినియోగం పరిష్కారం చూపుతుందని తెలిపారు.

చిన్నారులకు క్విజ్, డాన్స్ పోటీలు

విశాలాంధ్ర -భీమవరం: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు క్విజ్, డాన్స్ పోటీలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా గ్రంథా లయ అధికారి ఎస్.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత నెలన్నరగా జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. శు

క్రవారం శిబిరం ముగింపు సందర్భంగా పలు పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ జి.శ్యామ్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, చదువరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు తెలి పారు. ప్రపంచ పర్యా వరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వెలగపాడు, బొర్రంపాలెం, వల్లంపట్ల పంచాయతీల్లో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి

బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాల కోసం పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక్కో మొక్క నాటడం వలన పర్యావరణానికి ఉపయోగం కలుగుతుంది అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లుకుంట సొసైటీ సిఇఓ కెవిపి సత్యనారాయణ, వెలగపాడు సర్పంచ్ నైనారపు జలపాలు, గండబోయిన శ్రీను, పేరుబోయిన శ్రీనివాస రావు, చవల అప్పలరాజు, శేషు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి ఒక్కరు పచ్చదనం పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని ఐసిడిఎస్ గణపవరం సెక్టార్ సూపర్వైజర్ పి. తులసి అన్నారు. గురు వారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గణపవరం -4 అంగన్వాడీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించటం వలన గ్లోబల్ వార్మింగ్ జరగకుండా

చూడవచ్చునన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, పిల్లలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. పిప్పర సెక్టార్ పరిధిలోని కామర్రు గ్రామంలో మొక్కలు నాటారు. పిప్పర సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో మొక్కలు నాటారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మనభూమి అందమైన పర్యావరణ సమరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు పర్యావరణం కోసం కృషి చేయాలని మన కూటమి నాయకులు ఆంధ్ర రాష్ట్రం సీఎం నారా చంద్రబాబు నాయుడు, అలాగే ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో చెట్లు నాటాలని, మనం పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశం నెల్లిపూడి గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి, అలాగే కూటమి నాయకులు, జనసేన నాయకులు, జనసేన సభ్యులో పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్‌తో యువతకు ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర - నిడదవోలు : నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాల కల్పనకు స్కిల్ డెవలప్ మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాడేపల్లి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూరుగుపల్లి శేషారావును కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. శేషారావుకు ఉన్న అపూర్వ అనుభవంతో సమర్థవంతంగా పని చేసి వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు శిక్షణ అందించి వారిలో నైపుణ్యం పెంపొందించేందుకు కృషి ఆ పదవికే వన్నె తేవాలని కందుల దుర్గేష్ అభిలాషించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. నైపుణ్యా భివృద్ధి సంస్థకు బూరుగుపల్లి శేషారావు ఆ సంస్థకు, కూటమి మంచి పేరు తీసుకువస్తారని ఆశిస్తున్నానన్నారు.

మేడపాటి వివాహ వేడుకలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రౌతులపూడి :కాకినాడ జిల్లా రౌతులపూడి మండలంలో రౌతులపూడిలోని పైల సాంబశివరావు కళ్యాణమండపంలో పి చామవరం గ్రామానికి చెందిన మేడపాటి శ్రీనివాస్ కుమారుడి శుభకార్యానికి శాసనసభ్యరాలు వరుపుల సత్య ప్రభ రాజా, పైల సాంబశివరావు, వితంశెట్టి భాస్కర్ బాబు, రౌతులపూడి ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు తమరాల సత్యనారాయణ తదితరులు పాల్గొని ఆశీర్వాదించారు.

ప్రశాంతంగా డీఎస్సీ నిర్వహించాలి : జేసీ

విశాలాంధ్ర - అమలాపురం, కాట్రేనికోన : డీఎస్సీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం రూరల్ మండలం బట్లపాలెంలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ బి కృష్ణారావు పరిశీలించారు. ఆయా కళాశాలలో సమావేశం నిర్వహించి లైన్ డిపార్టెంట్ల అధికారులకు, కళాశాల యాజమాన్యాలు తీసుకోవలసిన చర్యలపై అనేక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 30 వరకు బట్లపాలెంలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు..మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీలో ఒక్కో సెషన్‌కి 160 మంది చొప్పున, బివిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఒక్కో సెషన్‌కి 170 మంది చొప్పున పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున కంప్యూటర్లు సాంకేతిక పరికరాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేసేలా కళాశాల యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య కన్నా పది శాతం కంప్యూటర్లను అదనంగా ఉంచుకోవాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభ్యర్థులకు తాగునీరు అందించేలా, కళాశాల ప్రాంగణాలలో చక్కని పారిశుధ్యం నిర్వహించేలా పంచాయతీ అధికారులు చర్యలకు జెసి ఆదేశించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో అత్యవసర వైద్య సహాయం కోసం వైద్య సిబ్బందిని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ఆయా మార్గాలలో తగినన్ని బస్సులు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ ఏబిఆర్‌విపి ప్రసాద్, అమలాపురం ఆర్డీవో కే మాధవి, డిఇఓ షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మమ్మీ, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంత లక్ష్మి, బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ బి కృష్ణ సతీష్, ప్రిన్సిపల్ టీవీజె రామారావు, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిం డెండెంట్ అడబాల కుమార్, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ డివిఎస్ వర్మ, ప్రిన్సిపల్ రత్నం రాజు పాల్గొన్నారు.

'జనాభా నిర్వహణ విధానం' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జనాభా సమతుల్యత సాధించే దిశలో జూన్ 20 లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జనాభా నిర్వహణ విధానం పోస్టర్ స్థానిక కలక్టరేట్ లో విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. జనాభా నిర్వహణ విధాన రూపకల్పనలో జిల్లాలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ముఖ్య ప్రణాళిక శాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందు కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తొమ్మిది ప్రశ్నలకు సంబంధించి ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ఈ నెల 20లోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు , అందులో భాగంగానే ప్రజల నుంచి విలువైన సూచనలు సలహాలు తో కూడిన అభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు విలువైన సూచనలు సలహాలను తమ అభిప్రాయాల రూపంలో పంచుకోవాలని కలెక్టర్ ప్రశాంతి కోరడం జరిగింది. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో తూర్పు గోదావరి జిల్లా ప్రజలు తమ వంతుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి - జేడి ఎల్. అప్పలకొండ, జెడ్పీ సీఈవో లక్ష్మణ రావు, డీపీఓ వి శాంతా మణి, డి ఈ వో కే వాసుదేవరావు, ఆర్డబ్ల్యూఎస్ఎస్ఇ బివిగిరి, జిల్లా భూగర్భ జల అధికారి వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున మొక్కలు నాటిన నేతలు , సిబ్బంది

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా దేవరపల్లి మండలంలో 2005 మొక్కలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండల పరిధిలో ఉన్నటువంటి 15 గ్రామ పంచాయతీల్లో గురువారం పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగింది. దీనిలో ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ పెద్దలు, రాజకీయ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ముఖ్యంగా దేవరపల్లి మండలం నందు దేవరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ కడిమి వేరు కుమారి, ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి, ఉపాధి హామీ ఎపిఒ శ్రీనివాసు, పిఆర్ఏఈ రాజారావు, గ్రామ కార్యదర్శి ఎన్ రవి కిషోర , తెలుగుదేశం పార్టీ నాయకుల గన్నమని హరికృష్ణ, ఉప్పులూరి రాంబాబు, పెన్మెస్సా సుబ్బరాజు. మాజీ ఎంపిటిసి కడిమి రాజు. ఉపాధి హామీ సిబ్బంది మరియు కూలీలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా దేవరపల్లి మండలం లోని కృష్ణ పాలెంలో వనం మనం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కిన నాగరాజు, పిన్నమణి సత్యనారాయణ, పోరాటి భాస్కర్ రావు, నాయుడు నాగేంద్రబాబు, పంచాయతీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా దేవరపల్లి పరమేశు బయోటెక్ మొక్కజొన్న పరిశ్రమ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పరిశ్రమ జనరల్ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. దేవరపల్లి సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ సీఈవో కె శ్రీనివాస్ శర్మ సొసైటీ సిబ్బంది గుర్ల వెంకటేశ్వరరావు పసుపులేటి రాధాకృష్ణ రమేష్ రైతులు కొండపల్లి సత్యనారాయణ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొని సొసైటీ ఆవరణలో మొక్కలు నాటారు .

మొక్కలు జీవకోటికి ప్రాణాధారం

విశాలాంధ్ర - అనపర్తి: మొక్కలే జీవకోటికి ప్రాణాధారమని, ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తొస్సిపూడి లాకుల వద్ద ఎమ్మెల్యే నల్లమిల్లి మొక్కను నాటారు. అనంతరం డ్వాక్రా మహిళలకు ఎమ్మెల్యే మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేతలి సుమ,మాజీ జెడ్పిటిసి పడాల వెంకట రామారెడ్డి, ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన : ఎంపీపీ

విశాలాంధ్ర - కడియం : ప్రగతి పర్యావరణ హితంగా ఉండాలని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కడియం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ ప్రసాద్, ఎంపీడీవో రమేష్‌లు పక్షులకు వరి కుచ్చులు కట్టి, నీటి కోసం కుండీలు ఏర్పాటు చేశారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచమంతటా అభివృద్ధి పేరిట పర్యావరణ విధ్వంసం జరుగుతోందని పేర్కొన్నారు. దీన్ని కట్టడి చేయక పోతే భవిష్యత్తులో భూమిమీద మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంద న్నారు. ఉద్యోగులంతా ప్రజలందరికీ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, బాధ్యత వివరించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి శ్రీనివాస రావు, టి కృష్ణమోహన్, అడపా సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, దేవదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

కామేష్ మహర్షికి ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర - కొత్తపేట : అమలాపురం శ్రీ కామాక్షి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కామేశ మహర్షి మృతి చెందడంతో పలివెల విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జాతీయ సేవా సంస్థ అధ్యక్షుడు దుళ్ళ వెంకటేశ్వర్లు, సభ్యులు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలాపురం కామాక్షి పీఠం ప్రారంభించి ఏభై ఎనిమిద సంవత్సరములుగా ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్రంలోనే కోనసీమకు గొప్ప ఖ్యాతిని ఆర్జించి పెట్టిన నిస్వార్ధపరుడు కామేష్ మహర్షి అని కొనియాడారు. ఆయన మృతి కోనసీమకు తీరని లోటు అని అన్నారు. ఆయనచే 25 ఏళ్ళ క్రితం పలివెలలో సీతారామరాజు జాతీయ సేవ సంస్థను ప్రారంభింపజేసామని తెలిపారు. అప్పటి నుండి ఈ సంస్థ ఎన్నో ఘన విజయాలు సాధించందని ఆయన మరణము సంస్థకు తీరనిలోటని రేపు జరగనున్న ఆయన అంత్యక్రియలకు సంస్థ సభ్యులు పాల్గొంటారని దుళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెదపూడి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 2050 నాటికి భూతాపం పెరిగిపోవడమే కాకుండా నీరు, ఆహారం దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికే ఐక్యరాజ్యసమితి హెచ్చరించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పెదపూడి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్యే నల్లమిల్లి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణంలో భాగమే కార్తీక మాసంలో నిర్వహించే వన సమారాధన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, అధికారులు, ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన నేతలు

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంపన రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ధూళిపూడి నాగేంద్ర ప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల వెంకటరమణ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) కార్యదర్శి సూరంపూ వెంకటరమణ, బూత్ ఇన్చార్జి ధూళిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు, ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు పనిచేయాలని, భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని పర్యావరణం, కోసం నేటినుంచి అయినా ప్రతీ ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లి రోజులో మొక్కలు నాటుదాం పర్యావరణంను కాపాడు కుందామని ప్రతిజ్ఞ చేయ్యాలన్నారు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - కరప : కరప గ్రామ పంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను ఎంపిడిఓ అనుపమ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో అనుపమ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం వాటిని పెంచే బాధ్యత ప్రతీఒక్కరిపై వుందన్నారు. డిప్యూటి ఎంపిడిఓ వేలాది శ్రీనివాసరావుతో కలిసి మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, కార్యదర్శి నిర్మలా దేవి, భోగిరెడ్డి గంగాధర్, దేవు వెంకన్న, పేకేటి దుర్గాప్రసాద్, యాళ్ళ పండు, బిజెపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాల ముగింపు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడలోని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు గత 33 రోజులుగా నిర్వహించుచున్న వేసవి విజ్ఞాన శిబిరాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ , పర్సన్ ఇన్ఛార్జ్ రాహుల్ మీనా, మాట్లాడుతూ చిన్న తనం నుండి పుస్తక పఠనం, గ్రంథాలయ సందర్శన చేయుట వలన రాబోయే కాలంలో ఉన్నత స్థానాలలో ఉండవచ్చునని, అయన రాజస్థాన్ స్వస్థలమైన ఇక్కడి వచ్చి తెలుగు నేర్చుకొని స్పష్టంగా మాట్లాడటం నేర్చుకోవటం అంత చదువు మీద ఇష్టంతోనే జరిగిందని, నేను ఇప్పటికి విద్యార్థిగానే ఉన్నానన్నారు. ప్రజల ఉపయోగార్థం అన్నికాలాల పుస్తకాలను ఒకేచోట చేర్చి రక్షించే ప్రదేశాన్ని గ్రంథాలయమంటారన్నారు. సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి పాలంకి నాగరాజు మాట్లాడుతూ, గ్రంథాలయాలు-జ్ఞానానికి వేదికలని, గ్రంథ పఠనం అజ్ఞాన హరణమని, గ్రంథాలయాలు ఇలలో కొలువైన దేవాలయాలన్నారు. అనంతరం ఈ 33 రోజులు వచ్చిన విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ అండ్ పేపర్ క్రాఫ్ట్ పై శిక్షణ ఇచ్చిన బి సూర్యనారాయణ రిటైర్డ్ టీచర్ని, ట్రైనర్ సాఫ్ట్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ ఇచ్చిన ఎం సత్య బాల డిఆర్డిఎని, మ్యూజికల్ అండ్ మోరల్ స్టోరీస్ పై శిక్షణ టీచర్ని తదితర టీచర్ని దుశ్శాలువాతో సత్కరించి మెమోంటోలు అందించుట జరిగినది. అనంతరం ఈ 33 రోజులు వేసవి విజ్ఞాన శిబిరాలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు మెమోంటోలు మరియు ప్రశంసాపత్రా లను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎల్ వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఎమ్. శ్రావ్య, టి. సాయి వెంకట్రావు, రికార్డ్ అసిస్టెంట్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెల్లారావును ఆశీర్వదించిన ముద్రగడ

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. కత్తిపూడి గ్రామానికి చెందిన కొయ్యా వెంకట రమణ సోదరుడు చెల్లారావు వివాహానికి హాజరై వరుడును ఆశీర్వదించారు. గ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గిరిబాబును కలిశారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్, మైత్రేయ ఉమన్స్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు సంయుక్తంగా కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో కాకినాడ కోర్టు ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కోర్టు ప్రాంగణాన్ని న్యాయవాదులు, వినియోగదారుల కోర్టు సభ్యులు, ప్లీడర్ గుమస్తాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, శుభ్ర పరిచి, చెత్తను, ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. తరువాత ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేస్తామని శపథం చేసారు. కార్యక్రమానికి ముఖ్యాతిధిగా ఏపీ బయో డైవర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ వి సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజూ పర్యావర్ణ దినంగా పరిగణించి, పర్యావర్ణహిత దైనందిక చర్యలు చేపట్టాలన్నారు.ఎవన్జీసీ సౌజన్యంతో ఇచ్చిన జ్యూట్ బాగులు, ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా పంచారు. అనంతరం కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం అందరికి మొక్కలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావర్ణాన్ని, భూమిని కాపాడాలన్నారు. బార్ అసోసియేషన్ కార్యనిర్వహణ కమిటీ పర్యావర్ణానికి

హితమైన పద్ధతులు వ్యక్తిగతం గాను, కోర్టు ప్రాంగణం లోను పాటించి, ప్రజలలో ఈ విషయమై చైతన్యం తేవడానికి ప్రయత్నిస్తామన్నారు. వినియోగదా రుల కమిషన్ సభ్యులు మైత్రేయ వుమన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చెక్కా సుశీ మాట్లాడుతూ తమ కోర్టులోను నిత్యం తమ సంస్థ ద్వారా పర్యావర్ణ హిత కార్యక్రమాలు చేపడతామన్నారు. చాగంటి నాగేశ్వరావు మాట్లాడుతూ ఇప్పటికే వినియోగదారుల కోర్టును ప్లాస్టిక్ రహిత ప్రాంగణముగా ప్రకటించి, ప్లాస్టిక్ బ్యాన్ చేసామని తెలిపారు. తరువాత కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటి జనగణమన గీతంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో కల్పకం ఏచూరి మహిళా శక్తి అధ్యక్షులు సత్యవాణి, ఈషా ఉమెన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ రమాదేవి, స్వావ్ సంస్థ అధ్యక్షులు శ్యామ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి చెక్కపల్లి చంటి, ఉపాధ్యక్షులు పెన్మాత్స రామచంద్ర రాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కామాక్షి పీఠాధిపతి మహర్షి మృతి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో నడిచే దైవంగా కోనసీమ ప్రజలతో కొని యాడబడే అనాధ పిల్లల ఆశ్రమం కామాక్షి పీఠాధిపతి యర్రంరాజు బెహరా (కామేశమహర్షి) 83 అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కామేశ మహర్షికి వైద్య సేవలు అందిస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో కామాక్షి పీఠంలో గురువారం తెల్లవారు జామున 3.30 గంటలకు స్వామీజీ కన్నుమూశారు. రాష్ట్రవ్యా ప్తంగా కామేష మహర్షికి పేరు ప్రఖ్యాతులు న్నాయి. వందలాదిమంది అనాధ పిల్లలకు తన ప్రేమ మందిరంలో ఆశ్రయం కల్పించి వారి అలనా పాలన చూసి గొప్ప చదువులుగా ఇంజనీర్లు, డాక్టర్లు తీర్చిదిద్ది సమాజంలో ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చి దిదన మహా గొప్ప మహనీయులు కామేశ మహర్షి, ఎందరెందరు కన్నవారు చీకటి పాపానికి సజీవ సాక్ష్యంగా నిలిచి గొప్పతనం దర్శనమిచ్చి అనాధ బాలలకు నవజీవనమిచ్చి వారికి ఆశ్రయను కల్పించి అన్నం పెట్టి చదివించి ప్రయోజకులను

చేసిన కామేశ మహర్షి నడిచే దైవంగా కొనియాడ బడతారు. ఎక్కడ కుప్ప తొట్టిలో అనాధ శిశువు దొరికిన చేరేది కామాక్షి పీఠానికి అలా దొరికిన అనాధ శిశువులను కామేష మహర్షి అక్కున చేర్చుకుని వారిని ఉత్తమ ములుగా తీర్చిదిద్దారు. కామేష మహర్షి ఆకస్మిక మరణంతో కామాక్షి పీఠం శోకసంద్రంగా మారింది. అనాధ పిల్లలు కన్నీళ్లు హృదయాలను ద్రవింపజేస్తుంది. కామేష మహర్షి అంత్యక్రియలు శు క్రవారం ఉదయం కామాక్షి పీఠంలోని జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర కార్మిక మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు, కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు సంతాపం ప్రకటించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

విశాలాంధ్ర తాళ్లపూడి : ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకపల్లి నందు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా శిక్షణ కొద్దీ సేపు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. బయటి మార్కెట్లో ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. గ్యాస్ బండలు ప్రభుత్వమే సరఫరా చేయాలని, జీతాలు పెంచాలని, జీతాలు, వంట సొమ్ము ప్రభుత్వం చాలా ఆలస్యంగా చెల్లిస్తుందని అందువల్ల వడ్డీల భారం భరించలేక పోతున్నామన్నారు. అందువల్ల ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడాటి భాగ్యవతి, కృష్ణ కుమారి, భవాని, ఎస్ సీత, బి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

తండ్రి ఆశయాలను పంచుకున్న కుమారులు

విశాలాంధ్ర - కడియం : తల్లిదండ్రుల ఆస్తులను, హక్కులను మాత్రమే పంచుకునే పిల్లలున్న ఈ రోజుల్లో తండ్రి ఆశయాలు పంచుకున్న పల్ల వెంకన్న కుమారులు సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, గణపతి లు నేటి సమాజానికి ఆదర్శమని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె వాసుదేవరావు అన్నారు. పల్ల వెంకన్న 89వ జయంతి వేడుకలు కడియపులంకలో ఆయన విగ్రహం వద్ద పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వేమగిరి బుద్ధవిహార్ నిర్వాహకులు జగదీశ్వరావు, నర్సరీ రైతులు, గ్రామస్తులు పాల్గొని వెంకన్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలల నుండి పదవ తరగతిలో టాపర్లగా నిలిచిన 11మంది విద్యార్థులకు లక్ష రూపాయల నగదు, జ్ఞాపికలు, సర్టిఫికెట్స్‌తో కె వాసుదేవరావు సత్కరించారు. నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. పల్ల వెంకన్న జయంతి, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పల్ల వెంకటేష్, వినయ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర: తాళ్లపూడి జలజీవన్ మిషన్ ఆధ్వర్యం లో జరిగిన అభివృద్ధి పనులు పరిశీలించేందుకు ఒక బృందం తాళ్లపూడి మండలం రాగోలపల్లి గ్రామం, పోచవరం గ్రామంలో పర్యటించారు. గ్రామాల్లో వుండే వాటర్, శానిటేషన్ కమిటీతో కలిసి జల జీవన్ మిషన్ బృందం పలు విషయాలను చర్చించారు. పోచవరం పంచాయతీ కార్యాలయానికి వచ్చిన కేంద్ర బృందానికి గ్రామ సర్పంచ్ కాకర్ల హేమలత, కార్యదర్శి రామలక్ష్మి లు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి కేటాయించిన పనులు వివరాలను ఆర్ డబ్ల్యూ ఎస్ఈఈలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలోనే టీడీపీ నాయకులు అనపర్తి ప్రసాద్ తమ గ్రామం లో త్రాగు నీటి అవసరాలను, పైపులైన్, ట్యాంక్ చేపట్టాల్సిన పనులు గురించి కేంద్ర బృందానికి తెలిపారు. నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు జలజీవన్ మిషన్ ద్వారా చేసిన పనులు కాకుండా పంచాయతీ ద్వారా ఎప్పటి కప్పుడు మరమ్మతు పనులు, భూమిలో పాడైపోయిన పైప్ లు మారుస్తూనే ఉన్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ కేంద్ర బృందంలో కె ప్రకాష్, జె శ్రీమన్నారాయణ, ఏ. ప్రవీణ్‌లు విచ్చేయగా వారికి ఆర్. డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ.బీవీ గిరి, ఏ.ఈ సూర్యహాస్‌లు పనులు గురించి వివరించారు. గ్రామాల్లో సరఫరా చేసే నీటిని ఏ విధంగా పరిశీలిస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. ఇదే సందర్భం లో పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమంలో కేంద్ర బృందం పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, బ్యాగుల పంపిణీకి సిద్ధం : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, నిఘంటువులు తదితర విద్యా సౌకర్యాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.గురువారం సాయంత్రం కోరుకొండ మండలం కోరుకొండ జెడ్పీ హై స్కూల్‌ను సందర్శించి, అక్కడ స్టాక్ చేసిన పుస్తకాలు, కిట్స్ వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యా అధికారి కె వాసు దేవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, విద్యార్ధులకి స్కూల్స్ ప్రారంభించే నాటికి పుస్తకాలు ఇతర సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

కోరుకొండ జెడ్పీ హై స్కూల్‌లో పాఠ్య పుస్తకాలు, బెల్టులు బ్యాగులు కిట్స్ పంపిణీకి సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. పాఠ్యపుస్తకాల కేటాయింపు 28,935 (100%) కంటే అధికంగా సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. విద్యార్థుల వయస్సు, తరగతులను దృష్టిలో పెట్టుకొని బ్యాగులు మూడు పరిమాణాలలో పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి విద్యార్థులందరికీ సమగ్ర విద్యా ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిఈవో కే వాసుదేవరావు తెలిపారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పెన్మెత్స బంగార్రాజు, జెడ్‌పిటిసి బోణం సాయిబాబా, మండల ప్రత్యేకాధికారి ఎంవి రామారావు, ఎంపిడిఓ బికెవిఎస్ వెంకట రామన్, గ్రామ సర్పంచ్ గెద్దం సుధ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి పివి ప్రసాదరావు, డిప్యూటి ఎంపిడిఓ యు చంద్రశేఖర్, మండల పరిషత్ పరిపాలనాధికారి వి రామస్వరూప్, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు ఆర్‌ఎస్‌ఎస్ శివ ప్రసాద్, షేక్ షమీర్ వల్లీ, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలను కాపాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర - సీతానగరం: మొక్కలను కాపాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలో కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపిడిఓ ఎమ్ భారతి, తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోటి మొక్కలను నాటాలని దృఢ సంకల్పంతో పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగానే తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 4లక్షల మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటి పరిరక్షణకు భాగం అవ్వాలని అన్నారు. వాతావరణం సమతుల్యంగా ఉంటేనే జీవా మనుగడ సాధ్యం అని అన్నారు. ఈ సమతుల్యంగా ఉండాలి అంటే మొక్కలు పెంచడం ఒకటే మార్గం అని అన్నారు. దీనిలో భాగంగానే డ్వాక్రా మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ సత్యవతి, సచివాలయం సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఆర్డీవో

విశాలాంధ్ర - కొత్తపేట : పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్డీవో శ్రీకర్ బాబు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో సర్పంచ్ తస్మా బాబు ఆధ్వర్యంలో ఆర్డీవో మొక్కలు నాటి, మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాలూరు సత్యానందం, సంపతి కనకేశ్వరరావు, పాలాటి మాధవ్ స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి : ఆర్డీవో

విశాలాంధ్ర- కొవ్వూరు : ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కొవ్వూరు పట్టణంలోని అల్లూరి వెంకటేశ్వరరావు ఇండోర్ స్టేడియం సమీపంలో అవంతి ఫౌండేషన్ కొవ్వూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ మనిషి దయనందన జీవితంలో ప్లాస్టిక్ వినియోగానికి అలవాటు పడి అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ప్లాస్టిక్ ను నియంత్రించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సి పల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు చేపట్టడం జరిగిందని, అన్నారు ప్లాస్టిక్ నియంత్రించడంలో ప్రజలందరూ సహకరించాలని, కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర బోడపాటి ముత్యాలరావు, పిల్లలమర్రి మురళీకృష్ణ, జనసేన నాయకులు పోలిశెట్టి శివ అవంతి ఇండస్ట్రీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

రాక్షసి పాలన ముగిసింది... పండుగ చేసుకుందాం

విశాలాంధ్ర - నిడదవోలు : రాక్షసి పాలన ముగిసింది. సుపరిపాలన ప్రారంభమై ఏడాది పూర్తి అయిన సందర్భంగా పండుగ చేసుకుందామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు మంత్రి దుర్గేష్ ఆదేశాల మేరకు సుపరిపాలన ప్రారంభమైంది రాక్షసి పాలన ముగిసింది అనే నినాదంతో నిడదవోలు పట్టణం లోని గణపతి సెంటర్లో వీర మహిళలు రంగవల్లులు వేయగా, కూటమి నాయకులు, ప్రజలు బాణాసంచా పేల్చి విజయోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానంగా ముగ్గుల పోటీలు, పిండి వంటలు తదితర కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాక్షసి పాలన ముగిసింది. సుపరిపాలన ప్రారంభమై ఏడాది పూర్తి పై చేసుకుంది పండుగ చేసుకుందామని మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు సందేశం ఇచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనా తీరును పలువురు వక్తలు కొనియాడారు. "పీడా విరగడై ఏడాది" అయిందని పలువురు నినదించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ వైస్ చైర్మన్ షేక్ వజీరుద్దీన్, నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

దేవుడి ఆదాయానికి గండి?

- గుట్టుచప్పుడు కాకుండా పాట నిర్వహణ.. వెల్లువెత్తిన విమర్శలు
- రికార్డులు చూస్తే కానీ చెప్పలేం : ఈవో

విశాలాంధ్ర - సీతానగరం: తమ గ్రామాల పరిధిలోని 4 ఎకరాల 84 సెంట్లు పంట భూములకు సంబంధించి సంబంధిత అధికారులు మొక్కుబడిగా పాట నిర్వహించి దేవుడి ఆదాయానికి గండి కొందుతున్నారని మండలంలోని ముగ్గళ్ళ, రఘుదేవపురం గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి పలువురు రైతులు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని శ్రీ వేణు గోపాలా స్వామికి ఆలయానికి సంబంధించిన మండలంలోని రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల సుద్ద మెట్ట దగ్గర సర్వే నంబర్ 625/1 లో ఉన్న 4 ఎకరాల 84 సెంట్లు పంట భూమి ఉన్నదన్నారు. దీనిలో భాగంగా 2025 /27 సంవత్సరానికి స్థానిక పంచాయతీలో వేలం నిర్వహించకుండా సదరు కౌలురైతు నివాసంలో కూర్చుని 5 శాతం పెంచి పాట పెట్టినట్లు నమోదు చేసుకొని వెళ్లి పోయారనీ ఆరోపించారు. దేవుడికి వచ్చే ఆదాయం అధికారులు గండి కొడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ రైతుల సమక్షంలో తిరిగి పంచాయితీ కార్యదర్శి, వీఆర్ఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పంట భూమి పాట నిర్వహిం చాలని రైతులు డిమాండ్ చేశారు.అలాగే ఈ వివాదం పై దేవాదాయ శాఖ కమిషనర్ కు మెయిల్, రిజిస్టర్ పోస్టు ద్వారా పిర్యాదు కూడా చేయడం జరిగింది అని తెలిపారు. దీనిపై ఈఓ వివరణ కోరగా మాకు చాలా భూములు ఉంటాయని రికార్డులను చూస్తే కాని చెప్పలేము అని చెప్పడం గమనార్హం.

దక్షిణ భారతదేశంలో నూతన టీవీసీతో ఆశీర్వాద్ ఆటా ప్రచారం

విశాలాంధ్ర-రాజమండ్రి: భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ' ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ -అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్‌తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్‌తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుంచి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధా నాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ చేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

ఘనంగా జగదీష్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం చిన్నాయ గూడెం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గడ జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరపల్లి మండలం శివారు ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం రాత్రి జగదీష్ జన్మదిన వేడుకలు సందర్భంగా గోపాలపురం నియోజకవర్గంలో నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి గడ జగదీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బర్త్డే కేకను కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మాజీ మంత్రి గోపాలపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తానేటి వనిత, దేవరపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచిపూడి సతీష్, గోపాలపురం మండలం వైసీపీ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, దేవరపల్లి జడ్పిటిసి పొట్టి స్వర్ణలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాది సుబ్బారావు, దేవరపల్లి మండలం వైసీపీ మహిళా అధ్యక్షురాలు కడలి హైమావతి తదితరులు పాల్గొని జగదీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ జగదీష్ మాట్లాడుతూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు తన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిత్యలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్యయూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రాంగణంలో మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్స్‌లర్లు డా ఎస్ రమాశ్రీ, డా ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా జి సురేష్‌లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా విలాస్ అనిల్ చవాన్, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్. డా డి కిషోర్, డా ఎంవి రాజేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్. బి రాంబాబు, ఐవి వీరాంజనేయులు, ఎల్ పరిణయశ్రీ, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : మంత్రి సుభాష్

విశాలాంధ్ర - కాకినాడ : పర్యావరణాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసశెట్టి సుభాష్ అన్నారు. గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రివర్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తంతో పర్యావరణానికి సంబంధించిన వివిధ సమస్యలపై దృష్టి సారిస్తుందన్నారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ ఇతివృత్తం ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు అంశమన్నారు. ప్రపంచవ్యా ప్తంగా అవగాహన పెంపొందించడానికి మరియు చర్యలను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన వేదికన్నారు. మొక్కలు నాటి చెట్లు పెంపకం ద్వారా మానవాళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం పురపాలక సంఘాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. పర్యావరణ సంరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు. విద్యార్థులకు స్థానిక పర్యావరణ సమస్యలపై స్పందించేలా ఉత్సాహం కలిగించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు పర్యావరణ అనురక్తిని నిబద్ధతగా కొనసాగించాలన్నారు. సహజ వనరులను కొల్లగట్టడాన్ని నివారించ గలిగితేనే భవితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించగలమన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రావు, జిల్లా అటవీ శాఖ అధికారిప్రసాదరావు, ఎండీపీవోపద్మ జ్యోతి, జైఇ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలి : మంత్రి

విశాలాంధ్ర- నూజివీడు: భావితరాలకు చక్కని పర్యావరణాన్ని అందించే పనిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం నూజివీడు మండలం బత్తులవారిగూడెంలోని నగరవనంలో అధికారులతో కలిసి మంత్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లాలో గురువారం ఒక్కరోజే పెద్దఎత్తున 4. 5 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి పెనుముప్పుగా వాటిల్లుతుందని, ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలన్నారు. క్లాత్ బ్యాగ్ లు వినియోగాన్ని పెంచాలన్నారు. నూజివీడు అటవీ శాఖ పరిధిలో 5 వేల మొక్కలు నాటుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ ఒక్కరూ తన పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో మొక్కలను నాటడం ఒక అభిరుచిగా చేసుకోవాలని, మొక్కలను నాటడంతో పాటు వాటి పరిరక్షణకు చర్యలు తీసుకున్నప్పుడే పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తికి అర్థం చేకూరుతుందన్నారు. అనంతరం ప్రజలతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను మంత్రి పార్థసారధి చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శుభమ్, నూజివీడు సబ్ కలెక్టర్ బి, స్మరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లక్షల మొక్కలు నాటుటకు శ్రీకారం : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లా వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని, నాటిన మొక్కలను పరిరక్షించే బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపు ఇచ్చారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం ఉదయం "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరు కాగా చీఫ్ కన్సర్వేటివ్ ఫారెస్ట్ మూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వాతావరణంలో రెండు డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగితే మానవాళి జీవనం అస్తవ్యస్తం అవుతుందని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం బాధ్యత వహించాలని , నాటిన ప్రతి మొక్క పెరిగేలా సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. మనం నేడు నాటే మొక్క 20 ఏళ్ల తర్వాత భవిష్యత్తు తరాలకు ఉపయోగం లోనికి వచ్చే సమయంలో మహా వృక్షంగా మారుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ను ఒక ఉత్తేజభరిత మైన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ప్రతి సారి ప్రపంచంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఆర్ట్ కళాశాలలో ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో పెద్ద ఎత్తున చైతన్యం కలిగించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం మంచిది కాదు అన్న విషయం తెలిసినరోజున ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, మొక్కలు నాటడంతోనే మన బాధ్యత తీరిపోయిందని అనుకోకుండా వాటి సంరక్షణ కూడా మనం చూసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ద్వారా పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో, గోడౌన్లలో తనిఖీలు నిర్వహించి 5 నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సీజ్ చెయ్యడానికి ఐదు షి టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ మూర్తి, ఇంచార్జీ డి ఎఫ్ వో శ్రీనివాస్, డి ఈ వో కే. వాసుదేవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, ప్రజా ప్రతినిధులు, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు .

రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి : బొలిశెట్టి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం: వాణిజ్య కేంద్రంగా విరాజుల్లుతున్న తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, దానిలో భాగం గానే వచ్చే సంవత్సర కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వే శాఖ అధికారుల సహాయ సహకారాలతో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ రూపురేఖలు మార్చి ప్రజలకు అంకితం చేస్తానని రాష్ట్ర విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ ఇంజనీర్ పి.వి రమణారావు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ తాడేపల్లిగూడెం వివిధ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలు వేయడానికి తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్, నవాబుపాలెం,, జువ్వలపాలెం, పాతూరు శివాల యం, రైల్వే అండర్పాస్ బ్రిడ్జి నిర్మించడానికి పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తాడేపల్లి గూడెం నియోజకవర్గ అభివృద్ధికి చురుగ్గా పని చేస్తోం దన్నారు. అందులో భాగంగానే రైల్వే శాఖ అధికారులు విస్తృతంగా పర్యటించి అవసరమైన పరిసరాలను పర్యవేక్షించారన్నారు. రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ వారి బృందంతో రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు పర్యవేక్షించడం శుభా పరిణామణి తెలిపారు. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.23 కోట్లు, గూడ్స్ షెడ్లకు రూ.8 కోట్లు మంజూరు కాగా, ఎల్ సి నెంబర్. 374, 378, 379 వద్ద బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు లభించాయి. జువ్వలపాలెం వద్ద రూ.110 కోట్లతో మూడో బ్రిడ్జిని నిర్మిస్తున్నామన్నారు. మొత్తం రూ.300 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులకు మంజూరు లభించిందని తెలిపారు. ల్యాండ్ ఎక్విజేషన్ సమయంలో ప్రజలకు, రైతులు ఇబ్బందులు పడకుండా భూములు సేకరించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ ఇంజనీర్ పి.వి రమణారావు మాట్లాడుతూ చిత్తశుద్ధి నిబద్ధత కలిగిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పట్టుదలగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం లోని నిర్మిస్తున్న 12 మీటర్లు ఎఫ్ఓబి విజయవాడ డివిజన్ లో మొదటిది అన్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలతో ప్రస్తుతం 16 స్టేషన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి,అడపా ప్రసాద్,పుల్ల బాబి, ఎమ్మార్వో సీతారత్నం, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, సర్వేర్ రామకృష్ణ, ఇరిగేషన్ డి ఈ, ఇరిగేషన్, ఏయ్ ఏసుబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిపై బీజేపీ, జనసేనలకు చిత్తశుద్ధిలేదు : తాటిపాక మధు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాజమహేంద్రవరం నగర అభివృద్ధిపై బీజేపీ, జనసేన నాయకులకు చిత్తశుద్ధి లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరిగిన అఖిలపక్ష సమావేశమే నిదర్శనమని మధు పేర్కొన్నారు. రాజమండ్రి వారసత్వ సంపద, అభివృద్ధి, రానున్న పుష్కరాలు వంటి అంశాలపై చర్చించడానికి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తే కనీసం అసమావేశంలో పాల్గొనటానికి బీజేపీ, జనసేన నాయకులు రాలేదని పేర్కొన్నారు. ఆరెండు పార్టీలకు రాజమండ్రి నగర అభివృద్ధిపై భాధ్యతలేదని, ఇది రాజమండ్రి ప్రజలను అవమానించడమేనని మధు స్పష్టం చేసారు. అధికారంలో ఉండి బాధ్యతలేకుండా ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ఆపార్టీల నాయకులు అఖిల పక్షం అంటే ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడంలేదన్నారు. ఆరెండు పార్టీలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక వ్యతిరేక విధానాలను అఖిల పక్ష సమావేశంలో లేవనెత్తి నిలదీస్తారనే భయంతో డూమ్మా కొట్టారని పేర్కొన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో అధికార, ప్రతిపక్షమనేది సహాజమని అయితే ప్రజలకు జవాబు దారిగా ఉండటం ప్రధానమని అన్నారు. ప్రతి పక్షనేతలకు భయపడి ప్రజా సమస్యలపై చర్చకు దూరంగా ఉండటం రాజకీయ పార్టీ విధానం కాదని బీజేపీ జనసేన నేతలు తెలుసుకోవాలన్నారు. తాము అధికారం ఉన్నామని గొప్పలు చెప్పుకుంటూ తిరగడం తప్పా ఏఒక్క రోజైనా ప్రజలలోకి వెళ్ళి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారా, ఏఒక్క వ్యక్తి నుండి అయినా ధరఖాస్తూ తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామిల హామలుపై కృషి చేసారా అని నిలదీసారు. ఇవేమి చేయలేదు కాబట్టే ప్రతి పక్షపార్టీల నేతలు నిలదీస్తారని అఖిల పక్ష సమావేశానికి రాలేదని మధు పేర్కొన్నారు.

పనిగంటల పెంపు దుర్మార్గం

లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జూలై 9న యావత్ కార్మికవర్గం దేశవ్యాపితంగా సమ్మెకు సన్నద్ధమవుతున్న దశలో మన రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు తీవ్రంగా ఖండిచారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నది. సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధు ఒక ప్రకటన విడుదల చేశారు. 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 9 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకం. కార్మికుల రక్తమాంసాలు పిండి కార్పొరేట్‌లకు ఇబ్బడి ముబ్బడిగా లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో ఏఐ విస్తరించి మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణం. దీనికి వ్యతిరేకంగా జూలై 9న జరగనున్న జాతీయ సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది. యావత్ కార్మికవర్గం ఐక్యంగా ఈ దాడిని ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేస్తున్నది.

అన్యం రాంబాబుకు సుకుమార్ పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పంచాయతీరాజ్ డిఈఈ అన్యం రాంబాబును సినీ డైరెక్టర్ సుకుమార్ గురువారం సతీ సమేతంగా వచ్చి పరామర్శించారు. డిఇఇ అన్యం రాంబాబు మాతృమూర్తి అన్యం సత్యవతి వయోభారంతో ఇటీవల మృతి చెందారు. రాంబాబుని పరామర్శించేందుకు చిన్ననాటి స్నేహితుడు సుకుమార్ (పుష్ప సినిమా డైరెక్టర్) కుటుంబ సభ్యులతో ద్రాక్షారామం వచ్చి అన్యం రాంబాబును పరామర్శించారు. కాకినాడ పంచాయతీరాజ్ ఎస్ఇ ఏవీఎస్ శ్రీనివాస్, కాకినాడ డీఇఇ శ్రీనివాస్‌తో పాటు మరో డిఇఇ భాస్కర రమేష్ పరామర్శించారు. అయినవిల్లి మండల టీడీపీ నాయకులు గంగుమళ్ళ శ్రీనివాస్ తదితరులు రాంబాబును పరామర్శించారు.